

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



శనివారం, 25 మే 2024




SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 25 మే 2024






# శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న సుగవాసి, అతికారి

శతఘ్ని న్యూస్: రాజంపేట, భువనగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా రాజంపేట ఎన్డీఏ కూటమి అభ్యర్థి,సుగవాసి బాలసుబ్రమణ్యం, రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులుఅతి కారి కృష్ణ, కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ, తరపున ఘనస్వాగతం పలికి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థి, సుగవాసి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు, నియోజకవర్గ ప్రజలు బ్రహ్మాండమైన తీర్పు ఇచ్చారని రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి రాబోతుందని నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమికి ఊహించని విధంగా మెజార్టీ రాబోతుందని వైయస్సార్ పార్టీ ఎన్ని ప్రలోభావాలు పెట్టిన ఓటర్లు న్యాయం వైపు నిలిచారని జరగబోయే కౌంటింగ్ ఫలితాలలో మీరే చూస్తారని అన్నారు. జనసేన పార్టీ నాయకులు కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో మెరుగైన పాలన అందించే విధంగా కొత్త ప్రభుత్వం రాబోతుందని ఎన్డీఏ కూటమి విజయభేరితో రాబోతుందని కూటమి అభ్యర్థులకు సహకరించిన ప్రతి ఓటర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు ప్రతి కుటుంబానికి లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు బాలిశెట్టి హరి ప్రసాద్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు పుత్త రామచంద్రయ్య ఉమ్మడి కడప జిల్లా మాజీ తెలుగు యువత ఉపాధ్యక్షులు కుప్పాల వెంకటసుబ్బయ్య,జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య రాష్ట్ర వాణిజ్య విభాగపు కార్య నిర్వహణ కార్యదర్శి గంజి సుబ్బరాయుడు, అసెంబ్లీ కార్యదర్శి రామ్మోహన్ నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు చెంచయ్య నాయుడు, పార్లమెంట్ అధికార ప్రతినిధి, ఎన్నార్హై చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మెగాబ్రదర్స్ సేవాసమితి సభ్యులు



శతఘ్ని న్యూస్: గూడూరు పట్టణంలోని ఓం శ్రీ సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో రమణయ్య (85 )అనే వృద్ధుడు ఆశ్రయం పొందుతున్నాడు. ఈ క్రమంలో రమణయ్య అనారోగ్యానికి గురై శుక్రవారం ఉదయం మృతి చెందారు. అతనికి సంబంధించిన వారు ఎవరు లేకపోవడంతో వృద్ధాశ్రమం నిర్వాహకురాలు కళ్యాణి మెగాబ్రదర్స్ సేవాసమితి సభ్యులకు రమణయ్య మృతి చెందిన విషయాన్ని తెలిపారు. దీంతో మెగాబ్రదర్స్ సేవాసమితి సభ్యులు, జనసైనికులు ఓంకార్, మోహన్, విజయ్, సనత్, వెంకటేష్, సుబ్బయ్యలు వృద్ధాశ్రమంకు చేరుకొని రమణయ్య మృతదేహాన్ని హిందూ సాంప్రదాయం ప్రకారం గూడూరు సాదుపేట సెంటర్లో ఉన్న స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.









SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 25 మే 2024




